నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 05, అక్టోబర్ 2023 పేజీలు: 04



## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో

# అసలు ఏం జరుగుతోంది?





## కదిలిన జిల్లా యంత్రాంగం

- అస్వస్థతో గురైన బాలికలకు మెరుగైన వైద్య సదుపాయం
- ప్రస్తుతం గిరిజన బాలికల విద్యార్థులు సేఫ్ జోన్‌లో..
- డిటిడిఏ కమలాకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్-అక్టోబర్ 3:

**నాగర్ కర్నూలు** జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్, తీవ్ర స్వస్థతతో 14 మంది విద్యార్థినిలు హాస్పిటల్ పలైన్నరు. ఇట్టి విషయంపై "నేటి ఫోకస్ న్యూస్" దినపత్రిక ఈ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అసలేం జరుగుతుంది....? అన్న శీర్షిక సోమవారం ప్రచురితమైంది. దీంతో జిల్లా యంత్రాంగం మంగళవారం ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది.

### డిటిడిఓ, ఏటిడబ్ల్యూఓ వసతి గృహం సందర్శన..

గిరిజన బాలికల పాఠశాల వసతి గృహంలో 14 మంది విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ కావడం పట్ల కడుపులో నొప్పి, అస్వస్థత తో తీవ్ర ఇబ్బందులు పడ్డ విద్యార్థినిలకు జిల్లా ఉన్నతాధికారులు డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఏటిడబ్ల్యూఓ శంకర్ నాయక్ హుటాహుటిన మిగతా 2లో..



- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడాసామాగ్రి పంపిణీ

తొర్రూర్ మండలం, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:

**గుర్తూరులో ఆకేరు వాగుపై** చెక్ డాం నిర్మాణానికి శంకుస్థాపన, గుర్తూరు - ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన, గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి, అనంతరం గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ ది రైతు సంక్షేమ మిగతా 2లో..

## పాలకుర్తి నియోజకవర్గంలో

# మంత్రి ఎర్రబెల్లి విస్తృత పర్యటన



# గోముగా గోరు ముద్దలు!

- విద్యార్థి చేతితో చేతి ముద్దలు
- మంత్రి ఎర్రబెల్లికి బువ్వ తినిపించిన దళిత విద్యార్థులు

2







# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అసలేం జరుగుతోంది?



(మొదటిపేజీ తరువాయి..)

సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఈ సమస్య ఎలా ఉత్పన్నమైంది అన్న కోణంలో ప్రత్యేక కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు. గత 15 రోజుల్లో గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో రెండోసారి ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంపై జిల్లా యంత్రాంగం ఈ వసతి గృహంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

**భయాందోళనతో విద్యార్థులు ఇంటి బాట..**

గత 15 రోజుల్లో రెండుసార్లు ఫుడ్ పాయిజన్ కారణం వల్ల విద్యార్థులు కడుపులో నొప్పి, స్వస్థతతో అచ్చంపేట, నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు చికిత్స చేయడానికి తీసుకెళ్లడం జరిగింది. నాటి నుండి నేటి వరకు విద్యార్థినీల తల్లిదండ్రులు మా పిల్లలకు ఏమైనా జరుగుతుందోననే భయంతో హాస్టల్ కాళీ చేసి పిల్లలను తమ స్వగ్రామాలకు తీసుకువెళ్లడం జరిగింది. మళ్లీ సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులు అనేక ఇబ్బందులు పడి విద్యార్థినిల తల్లిదండ్రులకు మీ పిల్లలను మేము అన్ని విధాలుగా చూసుకుంటామని భరోసా కల్పించి హాస్టల్ కు రప్పించారు. అంతలోనే మరో సంఘటన పునరావృతం కావడంతో అధికారులకు ఒక సవాలుగా మారింది. మంగళవారం గిరిజన బాలికల పాఠశాల వసతి గృహంలో 430 మంది విద్యార్థినీలకు, 110 మంది మాత్రమే ఉన్నారు. అందరిని ఒకే చోట కూర్చోబెట్టి విద్య బోధన చేపట్టడం జరిగింది. ఇట్టి విషయంపై ప్రతిపక్షాల నేతలు సంబంధిత ఉన్నత అధికారులపై తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**విద్యార్థినీలకు మెరుగైన పౌష్టికారం..**

ఫుడ్ పాయిజన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా హల్చల్ అవుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థినిలకు మెరుగైన



పౌష్టికారాన్ని అందించడంతోపాటు ఫిల్టర్ నీళ్లను అందిస్తున్నారు. త్వరలో విద్యార్థినిల ఆరోగ్య భద్రత దృష్టిలో పెట్టుకొని ఫిల్టర్ పాయింటును పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా నిత్యం ఆకుకూరలు అందించేందుకు ప్రయత్నాలు చేపడుతున్నారు.

# గోముగా గోరు ముద్దలు!

**తొర్రూర్ మండలం, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:**

ఆయనో మంత్రి, అంతకుముందే ఆరు సార్లు ఎమ్మెల్యే, ఒక్కసారి ఎంపీ, 40 ఏళ్ల జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నేత అలాంటి వ్యక్తి విద్యార్థులతో సామాన్యుడిలా వారి చేతి ముద్దలు తిన్నారు. తన స్థాయిని తగ్గించుకుని గోముగా గోరు ముద్దలు తిన్నారు. ఆయనెవరో కాదు ఆయనే రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సం ̆ఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. రాష్ట్ర మంత్రి గా వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకుంటూ....పాలకుర్తి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. గుర్తూరులో తన కార్యక్రమాన్ని ముగించు కొని హరిపిరాలలో మరో కార్యక్రమానికి వెళు ్తండగా ప్రభు త్వ స్కూల్ విద్యార్థులు మంత్రిని చూద్దాం అని గోడలు పైకి ఎక్కి చూస్తున్నారు. ఆది గమనించిన మంత్రి ఎర్రబెల్లి తన వాహనాన్ని దిగి అక్కడ వున్న విద్యార్థులతో ముచ్చటించారు. మంచిగా చదువుతున్నారా..., ఇప్పుడు స్కూల్ లో ఏం చేస్తున్నారు, మధ్యాహ్న భోజనం అందుతుందా.... అంటూ కుశల ప్రశ్నలు వేశారు. వాటికి విద్యార్థులు సమాధానం చెప్తూ... ప్రస్తుతం భోజనం తింటున్నాం అని చెప్పారు. అదే స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న మంగళంపల్లి తేజ్ కుమార్ తింటుండగా... మంత్రి ఎర్రబెల్లి బువ్వ మంచిగున్నదా అని అడిగాడు. బాగుంది అన్నాడు. మరి నాకు పెడ తావా అని అడిగాడు. ఇదిగో అంటూ ఆ తేజ్ పెట్టాడు.అతి సామాన్యుడిలా.... చిన్న పిల్లాడిగా ఆ బాబు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి తన చేతితో ముద్దలు తినిపించారు. చాలా బాగుంది బిడ్డ... అంటూ ఆ బాబును ఆశీర్వదించి తన పర్యటనకు బయలుదేరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతా... పెద్దాయాన మంత్రిగా ఉండి వారితో చిన్న పిల్లాడిలా, సామాన్యుడిగా ముచ్చట పెట్టడం ఆనందంగా వుందని అన్నారు.

# 'పాలకుర్తి'లో మంత్రి ఎర్రబెల్లి విస్తృత పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వంగతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నాము. సమృద్ధిగా సాగునీరు అందజేశాము. వాగులు వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృధా పోకుండా ఆపి భూగర్భ జలాలను పెంచాము. తాగునీటి సమస్యలు చేర్చి పరిశుద్ధమైన ఆరోగ్యకరమైన శుద్ధిచేసిన మంచి నీటిని ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నాము. రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, మిషన్ భగీరథ, సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన సంక్షేమ ప్రభుత్వం సీఎం కేసిఆర్ సబ్బండ కులాల కులవృత్తుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నాం.. సీఎం కేసీఆర్ రైతుబంధువుడే కాదు అందరి బంధువు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ చేస్తున్నారు. అందుకే రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిచింది. మన గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచి, అనేక అవార్డులను సంపాదిస్తున్నాయి. ఒక గుర్తూరు గ్రామానికి 72 కోట్లతో పలు అభివృద్ధి పనులను అమలు చేస్తున్నాము. దత్తత తీసుకొని అబివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దాను.. ఇకనుంచి గుర్తూరు కూడా నా ఊరే గుర్తూరు లోనే నా ఓటర్ కార్డ్ ను తీసుకుంటాను. మీరంతా నాకు అండగా నిలవాలి. అభివృద్ధికి తోడ్పడాలి. మిమ్మల్ని అందరినీ కాపాడుకునే బాధ్యత నాది అంతకుముందు ఆ గ్రామ ప్రజలు మంత్రికి బతుకమ్మలతో డప్పు వాయిద్యాలతో సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీ తీశారు. బైక్ ర్యాలీలో మంత్రి స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ప్రజలని ఉత్తేజపరిచారు. అనంతరం తొర్రూర్ మండలం హరిపిరాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, యువతకు క్రీడా వస్తువులు, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్న మంత్రి. తొర్రూర్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పట్టణ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తారు. తదనంతరం పాలకుర్తిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో మసీదును ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు ప్రజలు మహిళలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హరిపిరాల ముదిరాజ్ సంఘం ఎర్రబెల్లికి పూర్తి మద్దతు

## తొర్రూర్ మండలం, హరిపిరాల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:** హరిపిరాల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి బి ఆర్ యస్ పార్టీకి మద్దతు తెలిపారు. ముదిరాజ్ సంఘ సభ్యులు పులుగుజ్జ ఉపేందర్, వెంకన్న, ఉప్పలయ్య, పద్మయ్య, రవి, సాయి కుమార్, చిర్రబోయిన నర్సయ్య, మహేష్, మొగిలి రాములు, మహేష్, ఉప్పలయ్య, పాండవుల కుమార్, ముకేష్, బొంపెల్లి పిచ్చయ్య, శనిగరం శంకర్, పుప్పాల ఉప్పలయ్య, పులుగుజ్జ ఉప్పలయ్య తదితరులు బిఆర్ యస్ పార్టీకి మద్దతు తెలిపి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## మడిపల్లి ఉపసర్పంచ్ కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

- ప్రగాఢ సానుభూతి తెలిపిన నరసింహులపేట ఎస్సై గుండ్రాతి సతీష్
- ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:** మడీపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఉప సర్పంచుల పోరం జిల్లా ఉపాధ్యక్షులు నలుగురి రామలింగం వారి తల్లి వెంకటమ్మ మరణించగా దశదిన కర్మ కాండకు హాజరై వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి నలుగురి రామలింగంను ఓదార్చారు. భగవంతుడు వారి కుటుంబానికి ఓదార్పు ఇవ్వాలని, చనిపోయిన వారి అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మంత్రి నలుగురి వెంకటమ్మ చిత్రపటనికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి అన్నివేళలా, అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో వారి కుటుంబానికి నిత్యం అండగా నిలబడే, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు , ఈ కార్యక్రమంలో తోర్రూరు ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ , నరసింహుల పేట ఎస్ఐ గండ్రాతి సతీష్ , తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మండల ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ,స్థానిక సర్పంచ్ అంజలి ఐలయ్య, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి నరసింహారెడ్డి, కేతిరెడ్డి పాపిరెడ్డి, రావుల అనిల్ రెడ్డి, నలుగురి రాములు, నలుగురి రామ్మూర్తి ,గ్రామ వార్డు మెంబర్లు, గడీల సాయిలు, గడిల పుల్లయ్య, వేల్పుల వెంకటస్వామి, వేల్పుల బిక్షపతి, వేల్పుల రమేష్ మాదిగ, మాంకాల దుర్గయ్య, మాంకాల సాయి మల్లు, మాంకాల యాకయ్య, మాంకాల సంపత్, వేల్పుల వేణు, బండా పుల్లయ్య, మాంకాల అశోక్, చెడుపల్లి శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, మాంకాల శ్రీనివాస్, మాంకాల వెంకటేశ్వర్లు , మాంకాల రమేష్, కొండేటి గణేష్ ,కొండేటి బాబు, మాంకాల సురేష్, మా%శీ%కాళ చంద్రు, మాంకాల రవి గ్రామ పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు సోమవారం కుంట తండా, పిల్లిగుండ్ల తండా, చౌల్ల తండా, వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లికుదురు ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రొజెక్టర్ వితరణ

**నెల్లికుదురు, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:**

మండల కేంద్రం లోని ప్రభుత్వ జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ రోజు పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎం.రవి అధ్యక్షతన సమావేశం జెడ్ పిహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమం లో డాఎస్.నిర్మలాదేవి పాఠశాలకు 'కంప్యూటర్, ప్రొజెక్టర్, స్క్రీన్'ను బహుకరించారు. డా.ఎస్.నిర్మలా దేవి జెడ్ పిహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశా లలో ప్రాథమిక విద్య పూర్తి చేశారు.ఎం బిబిఎస్ పూర్తి చేసి గైనకాలజిస్టుగా డా.గా, విధులను నిర్వర్తించి,పదోన్నతి పొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా లో డిసిహెచ్ఎస్ గా పదవీ విరమణ చేశారు.చదువు కున్న పాఠశాల మీద మమకారంతో జిల్లా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసమని పాఠశాల కు అవసరమైన కంప్యూటర్ ప్రొజెక్టర్,స్క్రీన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు,ఉపాధ్యాయ బృందానికి అంద జేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి, ప్రధానోపా ధ్యాయులు ఎం.రవి మాట్లాడుతూ.. ఉన్న ఊరు,చదువు కున్న బడిని మరిచి పోకుండ పాఠశాల బాగు కోసం, దాతృత్వన్న చాటిన డా.ఎస్.నిర్మలాదేవిని అభినందించారు. ఉపాధ్యయులు, విద్యార్థులు, నిర్మలదేవిని ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులకు స్ఫూర్తిని ఇచ్చినందుకు ఆనంద వ్యక్తం చేశారు.కార్యక్రమము లో మోహనచారి,పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కక్కెర్ల దయాకర్,ఉపాధ్యాయులు డి పరంకుశచారి,ఎం భాస్కర్,ఎస్ వెంకట్ రెడ్డి,టి మధు,డి.రమేష్,ఎ. నర్సయ్య,వై రజినీకాంత్,గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.






## బొడ్డెమ్మ సంబరాలు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 04:**

పట్టణంలోని తెలంగాణలో పూల సంబరం మొదలైంది.మహిళలు, యువతులు, చిన్నారులు బొడ్డెమ్మ ఆటలు ఆడుతున్నారు. పితృ అమావా స్యకు తొమ్మిది రోజుల ముందే బొడ్డెమ్మ సంబరాలు ప్రారంభించు కుంటారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలో 11 వార్డు లో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో బొడ్డెమ్మ సంబరాలు మొదలైంది..మహిళలు,యువతులు, చిన్నపిల్లలు కలిసి ఒక పీఠపైన ఎర్రమట్టితో అంతస్తులుగా,గుండ్రంగా బొడ్డెమ్మను తయారు చేస్తారు. ప్రతిరోజు సాయంత్రం అలంకరించి.. దూపదీప నైవేద్యాలతో అర్చిస్తూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం ఆడుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల రాణి, ఉల్లెంగల సంధ్య, అనూష, పైండ్ల యాకమ్మ, పైండ్ల జయ, తంగేళ్లపల్లి కల్పన,పచ్చిమట్ల మమత, స్వాతి మహిళలు యువతులు చిన్నారులు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లోనే..

# అమలు చేయాలి

### ఐద్వా రాష్ట్ర నాయకులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ డిమాండ్. ఛలో డిల్లీకి తరలి వెళ్ళిన ఐద్వా నాయకులు



**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-అక్టోబర్ 4:**

బీజేపీ పాలనలో మహిళల పైన నిత్యం దాడులు, లైంగిక వేధింపులు, హింస పెరిగిందని, మణిపూర్ మారణకాండ నుంచి ప్రజల దృష్టిని మరల్చి రానున్న ఎన్నికలలో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం మహిళల పైన కపట ప్రేమ చూపిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చిందని, కాలయాపన చేయకుండా మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లో అమలు చేయాలని ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5 గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో పాల్గొనటానికి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఐద్వా నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బిజెపి పాలన నుంచి మహిళలను, దేశాన్ని రక్షించుకోవాలని, మోడీ పాలనలో మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, బతుకుదెరువు పైన ముందు ఎన్నడు లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ఏం మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ బట్ట కట్టాలన్నది బిజెపి నాయకులు శాసిస్తున్నారని, మరోపక్క నిత్యవసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద అరాచక పాలనకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకులు మెరుగు రమణ, షేక్ మేహెరూనీసా బేగం, పయ్యావుల ప్రభావతి, పత్తిపాక నాగసులోచన, గుడిమెట్ల రజిత, బాగం అజిత, పెండ్యాల సుమతి, కత్తుల అమరావతి, షేక్ షైనాబి, జాజిరి జ్యోతి, సైయ్యద్ నూర్జహాన్, గోడేటి రాజేశ్వరీలతో పాటు మొత్తం 54 మంది ఐద్వా నాయకులు ఛలో డిల్లీ కి బయలు దేరి వెళ్లారు.

### తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మద్ది సింగిరెడ్డి భార్య

# అనసూర్య మృతి

## నివాళులర్పించిన తమ్మినేని



**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మంరూరల్-అక్టోబర్ 4:**

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,దళ కమాండర్ అమరజీవి మద్ది సింగిరెడ్డి సతీమణి మద్ది అనసూర్య (82) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోలేపల్లిలో అనసూర్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు సింగిరెడ్డి కుటుంబం చేసిన సేవలను కొనియాడారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు కలరు.వారి కుమారుడు మద్ది వెంకటరెడ్డి సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.అనసూర్య మృతదేహాన్ని సందర్శించి నివాలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,జిల్లా నాయకులు యర్రా శ్రీను,మేరుగు సత్యనారాయణ,ఊరడి సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు నందిగామ కృష్ణ,వడ్లమూడి నాగేశ్వరావు,ఏటుకూరి ప్రసాద్ రావు,పొన్నం వెంకటరమణ, అద్దంకి తిరుమలయ్య,కొండం కరుణాకర్,దుండగల రాంబాబు, సిహెచ్. రత్నం, సిహెచ్.రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, కుర్మారావు, శేఖర్,టిడిపి నాయకుడు యలమద్ధి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు వెంకన్న, మహబూబ్ అలీ, రామస్వామి తదితరులు నివాళులర్పించారు.



## ఉమ్మడి జిల్లాలో ఇళ్ల పంపిణీ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-అక్టోబర్ 4:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన జిల్లా పట్టాల పంపిణీ , డబుల్ బెడ్ రూమ్ , గృహలక్ష్మి పథకంలో ఎంపీక చేసిన లబ్ధిదారుల అంశంలో అనేక అవక తవకలు జరిగాయని , నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని , వీటిపై అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్ నజీమా, కో కన్వీనర్ జి. నరేంద్ర డిమాండ్ చేశారు . బుధవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఐక్య వేదిక కోకన్వీనర్ లు బానోతు బద్రు నాయక్ నాయక్ , మట్టి ప్రసాద్ , వీరన్న నాయక్ , నాగేంద్ర నాయక్ , ఉపేంద్రభాయి , రవీంద్ర నాయక్ , శ్రీనివాస్ నాయక్ , జంగిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై

# ఎమ్మెల్యేకి వినతి పత్రం

**నేటి ఫోకస్ న్యూస్, కొత్తగూడెం-అక్టోబర్ 4:**

గత వారం రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు అందులో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ గారికి తమ సమస్యలు పరిష్కరించాలని అమ్మకు కానీ తమకు నెలకు వెయ్యి రూపాయల వేతనంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గతేడాది మార్చి లో పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ విడుదల చేయలేదని వెయ్యి రూపాయల వేతనంతో ఎలా కుటుంబాన్ని గడపాలని వాపోయారు. తమకు కనీస వేతనం అమలు చేయాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ పెంచి మెనూ అమలు చేయాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫాం



కాటన్ వస్తువులు ఐడి కార్డులు ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని వారు విన్నవించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ సుల్తానా, కుమారి, ఈసం రాణి, నజ్మా, పొంబోయిన లక్ష్మి, ఐలమ్మ, జయ, యాదమ్మ, సరిత, విజయ, లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.




## మహాసభలను జయప్రదం చేయండి

**నేటి ఫోకస్ న్యూస్, నేలకొండపల్లి-అక్టోబర్ 4:**

అక్టోబర్ 5వ తేదీన ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా ఎనిమిదో మహాసభలు పగడాల వెంకన్న కేపీఎల్ నగర్ (సీతారామ ఫంక్షన్ హాల్) నేలకొండపల్లిలో 200 మందితో జరుగుతున్నాయని ఎంపికైన ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ బుధవారం పట్టణములో జరిగిన సంఘం నిర్వహణ సమావేశంలో తెలిపారు. మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది పెండ్యాల వాసు దేవరావు వ్యవహరిస్తున్నారని, ఆయన సభలో తొలిపలు పలుకుతారని, మహాసభలను టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు ప్రారంభించి ప్రసంగిస్తారని, వక్తలుగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ప్రదీప్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు సివై పుల్లయ్య పార్టీ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రసంగిస్తారని, సంఘం జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు మహాసభలతో అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు, ఐ ఎఫ్ టి యు,,ఏ ఐ పి కే ఎం ఎస్, ఏ ఐ పి కే ఎస్ , బి ఓ సి ప్రతినిధుల సౌహార్ధ సందేశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఆశా వర్కర్లు,మధ్యాహ్న భోజన కార్మికుల మానవహారం



**నేటి ఫోకస్ న్యూస్, కారేపల్లి-అక్టోబర్ 4:**

తమ సమస్యల పరిష్కారం కోసం 11 రోజులుగా ఆశా లు, వారం రోజులుగా మధ్యాహ్నం భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈరోజు సమ్మె శిబిరం నుండి ప్రదర్శనగా రెండు రంగాల కార్మికులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షత వహించగా సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడారు. ఈ మానవహారంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మేదరి మంగతాయి విక్టోరియా, స్వరూప, రమణ, నాగమణి, భారతి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జంగా కళ్యాణి, కుమారి, సరోజ, కమ్మి పద్మ పాల్గొన్నారు.